| డాక్యుమెంట్ పేరు:<br>Medicover పర్యావరణ మరియు వాతావరణ మార్పు పాలసీ | డాక్యుమెంట్ రకం:<br>గ్రూపు పాలసీ | వెర్షన్:<br>2.0 |
|---|---|---|
| ఆమోదించినది:<br>Medicover AB (publ) బోర్డు ఆఫ్ డైరెక్టర్లు | డాక్యుమెంట్ యజమాని:<br>CEO | ఆమోదించిన తేదీ:<br>02.11.2021 |

# Medicover పర్యావరణ మరియు వాతావరణ మార్పు పాలసీ

## 1 పరిచయం

Medicover పర్యావరణ మరియు వాతావరణ మార్పు పాలసీ (ఈ "**పాలసీ**") Medicover గ్రూపు (Medicover AB (publ) మరియు దాని సబ్సిడరీలు) అంతటా వర్తిస్తుంది ("**Medicover**" లేదా "**Medicover కంపెనీ**").

## 2 ఈ పాలసీ ఉద్దేశ్యం

తన ప్రొడక్ట్‌లు మరియు సర్వీస్‌లను అందించే పూర్తి లైఫ్ సైకిల్ అంతటా కూడా తన పర్యావరణ ప్రభావాలను నిరంతరం మెరుగుపరుచుకోవడం మరియు నిర్వహించేందుకు Medicover కృషి చేస్తుందని ధృవీకరించడమే ఈ పాలసీ ఉద్దేశ్యం.
పర్యావరణం పట్ల శ్రద్ధ వహించడం, వాతావరణ మార్పు మరియు దాని ప్రభావాలను ఎదుర్కోవడానికి చర్యలు తీసుకోవడానికి Medicover కట్టుబడి ఉంది. Medicover పారిస్ ఒప్పంద లక్ష్యాలు కలిగిన కూటమిలో చేరిన పర్యావరణపరంగా స్థిరమైన వ్యాపారం.

ఈ పాలసీ EU టాక్సనమీలో పొందుపరిచిన పర్యావరణ లక్ష్యాలను ప్రతిబింబిస్తుంది:

- వాతావరణ మార్పు నివారణ
- పర్యావరణ మార్పులను స్వీకరించడం
- ధారణీయ ఉపయోగం, నీరు మరియు సముద్ర వనరులను సంరక్షించడం
- సర్క్యులర్ ఎకానమీకి పరివర్తన చెందడం
- కాలుష్య నివారణ మరియు నియంత్రణ
- జీవవైవిధ్య మరియు ఎకో సిస్టమ్‌లను సంరక్షించడం మరియు పునరుద్ధరించడం.

## 3 ఈ పాలసీ కింద ఎవరు కవర్ చేయబడతారు?

ఈ పాలసీ ప్రతి Medicover కంపెనీ మరియు దాని ఉద్యోగులకు (కింద నిర్వచించినట్లుగా) వర్తిస్తుంది.

## 4 నిర్వచనాలు

ఈ పాలసీలో ఉపయోగించినప్పుడు, "**ఉద్యోగి**" అనే పదంలో ఉపాధి ఒప్పందం కింద లేదా స్వయం ఉపాధి ప్రాతిపదికన లేదా అదే విధంగా Medicover ద్వారా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించబడి **ఏదైనా** Medicover కంపెనీలో పనిచేసే లేదా సేవలను అందించే ప్రతి వ్యక్తి అని అర్థం. "**ఉద్యోగి**" అనే పదంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్స్, మేనేజ్‌మెంట్ బోర్డు, సూపర్‌వైజరీ బోర్డ్ మరియు Medicover కంపెనీ ఇతర కార్పొరేట్ విభాగాలకు చెందించిన ప్రతి ఒక్క సభ్యుడు కూడా ఉంటారు.

| డాక్యుమెంట్ పేరు: Medicover పర్యావరణ మరియు వాతావరణ మార్పు పాలసీ | డాక్యుమెంట్ రకం: గ్రూపు పాలసీ | వెర్షన్: 2.0 |
|---|---|---|
| ఆమోదించినది: Medicover AB (publ) బోర్డు ఆఫ్ డైరెక్టర్‌లు | డాక్యుమెంట్ యజమాని: CEO | ఆమోదించిన తేదీ: 02.11.2021 |

## 5 అంతర్జాతీయ ఫ్రేమ్‌వర్క్‌లు మరియు రిపోర్టింగ్

UN గ్లోబల్ కాంపాక్ట్‌పై Medicover సంతకం చేసింది మరియు ఐక్యరాజ్య సమితి ధారణీయ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా తన ధారణీయ లక్ష్యాలను ఏర్పరుచుకుంది.

పర్యావరణ విషయాలను నివేదించేటప్పుడు, Medicover బహుళజాతి సంస్థల కొరకు OECD మార్గదర్శకాలు, వాతావరణ సంబంధిత ఆర్థిక వెల్లడింపులపై టాస్క్‌ఫోర్స్ (TCFD), గ్లోబల్ రిపోర్టింగ్ ఇనిషియేటివ్ (GRI) సిఫారసులతో సహా అయితే వాటికే పరిమితం కాకుండా అంతర్జాతీయ అత్యుత్తమ విధానాలను పాటించడానికి కృషి చేస్తుంది.

## 6 నిర్వహణ నిబద్ధతలు

Medicover వీటిని చేపడుతుంది:

- Medicover కార్యకలాపాలు నిర్వహించే దేశాల్లోని సంబంధిత పర్యావరణ చట్టాలు మరియు రెగ్యులేషన్‌లను అనుగుణంగా అన్ని కార్యకలాపాలు నిర్వహించడం
- వ్యాపార నిర్ణయాలు తీసుకునేటప్పుడు పర్యావరణ కోణంలో అవకాశాలు మరియు ప్రమాదాలను పరిగణనలోకి తీసుకోవడం
- మన కార్యకలాపాల నుంచి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి మానిటర్ చేయడం, లెక్కించడం మరియు చర్యలు తీసుకోవడం
- సమర్థత ఆధారంగా స్థిరమైన ఎనర్జీ మోడల్/వ్యూహాన్ని అనుసరించడం మరియు లభ్యమయ్యేటప్పుడు పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించడం
- మరింత పర్యావరణ స్నేహపూర్వకంగా ఉండేలా చేయడానికి డిస్ట్రిబ్యూషన్ మరియు లాజిస్టిక్స్ ప్రక్రియలను ఆప్టిమైజ్ చేయడం
- ప్రకృతి వనరులు బాధ్యతాయుతంగా మరియు స్థిరంగా నిర్వహించడం
- భవంతుల్లో నీటి యాజమాన్యం మరియు సమర్థతను మెరుగుపరచడం
- గాలి, నీరు, మట్టి, సజీవులు మరియు ఆహార వనరుల్లో కాలుష్యాన్ని నిరోధించడం మరియు తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం
- వనరులను వినియోగాన్ని గరిష్ఠం చేయడం, నీటి ఉత్పత్తిని కనిష్ఠం చేయడం, రీసైక్లింగ్ ప్రక్రియలను బలోపేతం చేయడం మరియు రీసైకిల్ చేసిన మెటీరియల్స్ ఉపయోగాన్ని పెంచడం ద్వారా సర్క్యులర్ ఎకానమీకి క్రమేపీ పరివర్తన చెందడం
- పర్యావరణ ప్రభావం తక్కువగా ఉండే డిజిటల్ పరిష్కారాలు మరియు సర్వీస్‌లు అభివృద్ధి చేయడం
- ISO 14001 లేదా EMAS వంటి పర్యావరణ నిర్వహణ వ్యవస్థలను పరిగణనలోకి తీసుకొని, క్రమేపీ అమలు చేయడం
- తన వాల్యూచైయిన్ అంతటా కూడా Medicover పరోక్ష పర్యావరణ ప్రభావాన్ని పరిగణించడం మరియు తగ్గించడానికి ప్రయత్నించడం.

# 7 పర్యావరణ రిస్క్ మేనేజ్‌మెంట్

Medicover వీటిని చేపడుతుంది:

- మా సంస్థ మరియు వాల్యూ చైయిన్ అంతటా పర్యావరణ సంబంధిత ప్రమాదాలు మరియు అవకాశాలను గుర్తించడం, మదింపు చేయడం, పర్యవేక్షించడం, ముందుగా ఊహించి చర్యలు తీసుకోవడం మరియు నివారణ చర్యలు తీసుకోవడం మరియు వాటిని మొత్తం రిస్క్ మదింపు నిర్వహణ మరియు రిపోర్టింగ్‌తో ఇంటిగ్రేట్ చేయడం
- వాతావరణ మార్పులకు అనుగుణంగా మరియు చురుగ్గా ఉండటానికి మా కార్యకలాపాలు మరియు ఆవరణల సామర్థ్యాన్ని పెంచడం

# 8 గవర్నెన్స్(పరిపాలన)

Medicover పర్యావరణ, వాతావరణ మార్పు విధానం మరియు పనితీరుకు CEO బాధ్యత వహిస్తారు. దీనికి సంబంధించి CEO, బోర్డు ఆఫ్ డైరెక్టర్‌ల సస్టైనబిలిటీ సబ్-కమిటీకి నివేదిస్తారు.

# 9 చట్టాలను పాటించడం

Medicover తాను కార్యకలాపాలు నిర్వహించే దేశాల్లో వర్తించే అన్ని చట్టాలు, నిబంధనలను పాటించాలి మరియు ఇండస్ట్రీ/సెక్టార్ ప్రమాణాలు, అత్యుత్తమ లభ్యవుతున్న విధానాలను పాటించడానికి కృషి చేయాలి. ఈ పాలసీ కనీస ఆవశ్యకతలను రూపొందిస్తుంది. ఇతర స్థానిక, ప్రాంతీయ లేదా అంతర్జాతీయ చట్టాలు, రెగ్యులేషన్‌ల్లో ఈ పాలసీలో పేర్కొన్న పర్యావరణ విషయాలకు మరింత కఠినమైన చర్యలు ఉంటే, వాటిని పరిగణనలోకి తీసుకోవాలి మరియు పాటించాలి. ఈ పాలసీ మరియు తప్పనిసరి స్థానిక రెగ్యులేషన్‌ల మధ్య వైరుధ్యం ఉన్నట్లయితే, రెగ్యులేషన్ అమల్లో ఉంటుంది.

# 10 అమలు చేయడం

ఈ పాలసీని అమలు చేయడానికి, దీనిని అనుసరించినట్లుగా ధృవీకరించడానికి అన్ని స్థాయిల్లో మేనేజర్‌లు బాధ్యత వహిస్తారు.

స్థానిక పాలసీలు ఉండవచ్చు అని, పాలసీల్లో వైరుధ్యం ఉన్నట్లయితే మరింత కఠినమైన చర్యలు ప్రబలంగా ఉన్నది అమల్లో ఉంటుందని గమనించండి. ఈ పాలసీని Medicover ప్రవర్తనా నియమావళి మరియు Medicover సప్లయర్ ప్రవర్తనా నియమావళితో కలిపి చదువుకోవాలి.

| డాక్యుమెంట్ పేరు:<br>Medicover పర్యావరణ మరియు వాతావరణ మార్పు పాలసీ | డాక్యుమెంట్ రకం:<br>గ్రూపు పాలసీ | వెర్షన్:<br>2.0 |
|---|---|---|
| ఆమోదించినది:<br>Medicover AB (publ) బోర్డు ఆఫ్ డైరెక్టర్లు | డాక్యుమెంట్ యజమాని:<br>CEO | ఆమోదించిన తేదీ:<br>02.11.2021 |

MEDICOVER

**వెర్షన్ చరిత్ర**

| *వెర్షన్* | *ఆమోదించిన తేదీ* | *రచయిత(లు)* |
|---|---|---|
| 1.0 | 28.11.2018 | డైరెక్టరేట్ ఆఫ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ & IR |
| 2.0 | 02.11.2021 | గ్రూపు స్ట్రాటజీ ఎడ్వైజర్ |

**డాక్యుమెంట్ వివరాలు**

| | *పాత్ర* | *తేదీ* | *సంతకం* |
|---|---|---|---|
| రచయిత(లు) | గ్రూపు స్ట్రాటజీ ఎడ్వైజర్ (రిచర్డ్స్ శాండ్స్) | 19.10.2021 | |

**ఆథరైజేషన్**

| | *పాత్ర* | *తేదీ* | *సంతకం* |
|---|---|---|---|
| ద్వారా ధృవీకరించబడింది | CEO (ఫ్రెడ్రిక్ రాగ్మార్క్) | 19.10.2021 | |
| సైన్ ఆఫ్ చేసినది | N/A | | |